నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 27. 2024 | www.navatelangana.com

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినం

నవతెలంగాణ- హన్వాడ



భారత విప్లవోద్యంలో సీపీఐ పోరాట ఘట్టలు త్యాగలతో భారత గడ్డ ఎరుపేక్కిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ సందర్భంగా హన్వాడ మండలం దాచాకాపల్లిలో శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి బాలకిషన్ జెండా ఆవిష్కరణ చేశారు కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎన్ శంకర్ నాయక్,జిల్లా నాయకులు చందభాష, సత్యనారాయణ రెడ్డి, వెంకట్ నాయక్ ,ప్రతాప్ నాయక్, రాజు నాయక్, గోపాల్,లక్ష్మణ్ ,రామస్వామి భగవంతు, రాజు, కావ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

సీఎం కప్ కబడ్డీ , నెట్ బాల్ క్రీడలు శుక్రవారం నుంచి మహబూబ్ నగర్‌లోని జిల్లా మైదానంలో నిర్వహిస్తున్నట్లు యువజన అభివృద్ధి అధికారి .శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ పురుషుల, మహిళల టోర్నమెంట్ ఈ నెల 27 నుంచి 30 వరకు జరుగుతున్నట్లు వారు వెల్లడించారు.నెట్ బాల్ క్రీడ పోటీలు 31 నుంచి 02- వరకూ జరుగుతాయని క్రీడల అధికారి తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు బోజన మరియు వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలు లీగ్ కవమ్ వాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారని తెలిపారు. పోటీలు 27 ఉదయం 11 గంటలకు ప్రారంభమౌతాయని తెలిపారు. ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల వ్యవహారాల సలహాదారులు జితేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు , డీకె అరుణ, మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,అనిరుధ్ రెడ్డి,మధుసుధాన్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, మహబూబ్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌పీ వెంకటేష్, కార్యదర్శి కురుమూర్తి గౌడ్ హాజరవుతారని తెలిపారు.

27,28న జీపీ కార్మికుల సమ్మె

నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామ పంచాయతి కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 27 ,28 శుక్ర శనివారాల్లో సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల వెల్లి కురుమూరి, టీయూసీఐజిల్లా కార్యదర్శి సాంబశివుడు ,జేఏసీగా జరిగే సమ్మెలో కార్మికులందరూ సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ సిబ్బంది నాలుగు నుంచి ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు.రెండో పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలన్నారు. గ్రామ ప్రజా సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ప్రమాద బీమా సౌకర్యం, రూ.10 లక్షలు కల్పించాలని, కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా జాబ్‌చార్ట్ విడుదల చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ గ్రాటిటీ పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు.నేడు రేపు జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు. 27 ఉదయం 10 గంటలకు టౌన్ హాల్ నుంచి తెలంగాణ చౌరస్తాలో జరిగే మహా ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అమ్మవారి ఆశిస్సులతోనే ఎమ్మెల్యే అయ్యాను

- కోటి రూపాయలతో అభివృద్ధి చేసి మొక్కును చెల్లించుకుంటా
- ఆలయ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ- నవాబ్ పేట

అమ్మవారి ఆశిస్సులతోనే ఎమ్మెల్యే అయ్యానని, అమ్మవారి మొక్కును కోటి రూపాయలతో అభివృద్ధి చేసి మొక్కును చెల్లించుకుంటానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు.శుక్రవారం మైసమ్మ దేవాలయ చైర్మన్,9డైరెక్టర్లతో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తాను ఎమ్మెల్యే గా గెలుపొందాలనే సదుద్దేశ్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ స్థాయిలో ప్రజాహిత పాదయాత్ర మొదలుపెట్టానని గుర్తుచేశారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేసినందుకు నేడు మైసమ్మ మళ్ళీ ఆయనకు తిరిగి పదవిని కట్టబెట్టిందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ జగన్మోహన్ రెడ్డికి సూచించారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మధన్, ఈశ్వర్ రెడ్డి ,ధుశ్యంత్ రెడ్డి, వాసు యాదవ్, తులసి రాం నాయక్, వెంకటేష్ గౌడ్ ,బంగ్లా రవి, మైనోద్దీన్, భూపాల్ రెడ్డి, అల్వాల్ రెడ్డి ,కత్తెర కృష్ణయ్య బుక్యావెంకటేశం, శ్రీహరి, కోట్ల రాజేష్, రవిందర్ రెడ్డి ,రాజశేఖర్ ,అంబదాస నాయక్,బంక వెంకటయ్య, బంక ఆంజనేయులు ,ఆనంద్,శంకర్‌నాయక్, కాటమయ్య, గోపాల్,సురేష్, పద్మమ్మ, ఆశన్న మాదవులు ఉమర్, అశోక్, డైరెక్టర్లు రామస్వామి, మల్లయ్య, శివరాజ్ ,రవిందర్ రవి, బాలస్వామి, నర్సింహ, సిబ్బంది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు 'మైనోద్దీన్'

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- ఘనంగా మైనోద్దీన్ పుట్టిన రోజు వేడుక



నవతెలంగాణ -నవాబ్ పేట

మైనోద్దీన్ కాంగ్రెస్ పార్టీలో మచ్చలేని నాయకుడిగా ప్రజా ఆదరణ పొందిన గొప్ప మానవతావాది అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన మైనారిటీ సీనియర్ నాయకులు మైనోద్దీన్ పుట్టిన సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ మైనోద్దీన్ పార్టీలో మచ్చలేని నాయకుడిగా ప్రజా ఆదరణ పొందిన గొప్ప మానవతావాది అని కొనియాడారు.మైనోద్దీన్ లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య సీనియర్ నాయకులు ధుశ్యంత్ రెడ్డి వెంకటేష్ గౌడ్ భూపాల్ రెడ్డి బంగ్లా రవి శంకర్ నాయక్ వాసు యాదవ్ నీల్య నాయక్ కోట్ల రాజేష్ శ్రీహరి రమేష్ గౌడ్ రాజశేఖర్ మాదవులు నాయకులు మైనోద్దీన్ కు ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బాలానగర్

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి అన్నారు. గురు వారం బాలానగర్ మండల కేంద్రంలో సంత బజారు లో శ్రీదత్త ప్రజా వైద్య శాలను ఆయన ప్రారంభిం చారు. కార్యక్రమంలో డాక్టర్ మౌనిక,అరబిందో, మారుతి. మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తను కలిసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కిషన్ గూడ గ్రామానికి చెందిన యువ నాయకులు యార నరేష్ కూతురు జన్మదినం సందర్భంగా ఆయన నరేష్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల బాగోగులే తమ పార్టీకి బలమన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ నియమాల్లో
ఏకపక్ష నిర్ణయాలు..?

- కందనులు క్రీడాకారులపై కక్ష సాధింపు
- నష్టపోతున్న దక్షిణ తెలంగాణ క్రీడాకారులు
- ఏఎఫ్ఐ నిబంధనలకు తూట్లు
- క్రీడాకారుల ఎంపికపై ఆరోపణలు
- మండిపడుతున్న క్రీడాకారులు,తల్లిదండ్రులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

డిసెంబర్ 22న నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జరిగిన రాష్ట్ర స్థాయి 10వ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్‌లో (అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) నిబంధనల ప్రకారం 32 మందిని జాతీయస్థాయికి ఎంపిక చేయాల్సింది. అయితే, సెక్రటరీ తనకు నచ్చిన క్రీడాకారులను మాత్రమే ఎంపిక చేస్తూ, అనధికారంగా నిర్ణయాలు తీసుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. 32 మంది బదులు కేవలం 24 మందిని మాత్రమే ఎంపిక చేయడం, ఐదవ,ఆరు స్థానాల్లో నిలిచిన దక్షిణ తెలంగాణ క్రీడాకారులను పూర్తిగా పట్టించుకోవడంలేదని బాధితులు పేర్కొన్నారు.

దక్షిణ తెలంగాణపై చిన్న చూపు?

2014 లో రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత, వరంగల్‌కు చెందిన సారంగపాణి కార్యదర్శి హోదాలో కొనసాగుతున్నారు.కానీ, దక్షిణ తెలంగాణ జిల్లాలకు చెందిన క్రీడాకారులపై ఆయనకు ద్వేష భావన ఉందన్నారు.ఈ ప్రాంత క్రీడాకారుల ఎంపికను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయా జిల్లాల క్రీడాకారులు వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన క్రీడా కారులు తన ప్రాతినిధ్యం కోల్పోతున్నారు.

తన సొంత జిల్లా క్రీడాకారులకు ఒక న్యాయం

గత రెండేళ్లగా క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ విభాగంలో ఆరో స్థానంలో ఉన్న హన్మకొండ జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉండటం వల్ల 32 మందిని జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. మొట్ట మొదటిసారిగా డిసెంబర్ 22 నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో జరిగిన 10వ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ ఎప్పుడు లేనివిధంగా 24 మంది క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేయ డం గమనార్హం. మెన్ అండ్ వుమెన్ కేటగిరీలో 12 మం ది, అండర్-20 బాల, బాలి కలు విభాగంలో 12 మందిని, అండర్-18 బాలబాలికలు నలుగురు,



అండర్ -16 బాలబాలికలు విభాగంలో నలుగురిని ఎంపిక చేసి 32 మందిని జాతీయ స్థాయికి పంపించాల్సింది. కానీ 24 మందిని మాత్రమే ఎంపిక చేసి ఐదో,ఆరు స్థానాల్లో ఉన్న దక్షిణ తెలంగాణకు చెందిన క్రీడాకారులు ఉండటం వల్ల వీరిని ఎంపిక చేయక పోవడంపై, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న జిల్లా క్రీడాకారులు

ఏఎఫ్ఐ నిబంధనల ప్రకారం, ప్రతిభను దృష్టిలో ఉంచు కుని ఎంపికలు జరగాలి. కానీ, రాష్ట్ర అథ్లెటిక్స్ సెక్రె టరీ వ్యక్తిగత వైఖరితో క్రీడాకారుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఇది కేవలం క్రీడాకారుల వ్యక్తిగత నష్టం కాదు, దక్షిణ తెలంగాణ క్రీడా రంగానికే నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ వ్యవహారశైలి పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. తను ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ, క్రీడాకారుల భవిష్యత్తు పై తానే అధికారం కలిగినట్లు ప్రవర్తిస్తున్నారని క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, ఆయా జిల్లాల సెక్రటరీలు మండిపడుతున్నారు.

క్రీడాకారుల తల్లిదండ్రుల ఆగ్రహం

ఈ విషయంపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "మా పిల్లలు ఏళ్ల తరబడి శ్రమించి సాధన చేశారు. వారిని ఒకే నిర్ణయంతో మా పిల్లలను ఎంపిక చేయకుండా ఏక పక్షంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీనికి రాష్ట్ర సెక్రెటరీ సమాధానం చెప్పాలి.

క్రీడాకారులకు అన్యాయం జరిగితే సహించం



జిల్లాలో ఇటీవల నిర్వహించిన 10వ తెలంగాణ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలలో మొత్తం 32 మంది క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేయాల్సింది.కానీ ఈసారి కేవలం 24 మంది మాత్రమే ఎంపికయ్యారు.గతంలో జరిగిన అన్ని క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్‌లలో 32 మంది క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ స్థాయికి పంపించారన్నారు.ఈసారి 24 మందిని మాత్రమే ఎంపిక చేయడం అన్యాయమన్నారు. "ఇది క్రీడాకారుల హక్కుల ఉల్లంఘన," అంటూ రమేష్ పేర్కొన్నారు.ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను వివరించాలి. రాష్ట్ర సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని, అతడిని పదవి నుంచి తొలగించాలి. క్రీడాకారులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం.

టి. రమేష్ ,నాగర్‌కర్నూల్

విద్య ,ఉపాధి వైద్యం వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్య, ఉపాధి, వైద్యం, వ్యవసాయానికే అధిక ప్రాధాన్యం ప్రజా ప్రభుత్వం ఇస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పట్టణం లోని మథర్సా ఇస్లామీయా కాషిఫ్ ఉల్ ఉలూమ్ సంస్థలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా నిబద్ధతతో విద్య అభివృద్ధికి పాటుపడుతున్న ఇటువంటి సంస్థలు చాలా ఉన్నాయని అటువంటి సంస్థలకు కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు గతంలో ఈ సంస్థకు విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని,వీరికి అవసరమైన కంప్యూటర్ కూడా అందించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పనిచేస్తుందని రాత్రి పండుకొని ఉదయం లేవంగానే నిర్ణయాలు తీసుకోదని అధికారులతోనూ మంత్రులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. అభివృద్ధి అనేది ఒక సంవత్సరంలో సాధ్యం కాదని ఒక్క సంవత్సరంలోనే 50 సంవత్సరాల పేదరికం దూరం కాదని అలా భావించడం కూడా కష్టతరమని ఆయన అన్నారు. రైతును బ్రతికించుకోవడం, నిరుద్యోగ యువతకు అండగా నిలిచి ఉపాధి అందించడం ఇవి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు అని అందుకే బడ్జెట్ లో సైతం ఎక్కువ నిధులు వీటికి కేటాయించి బడ్జెట్ లో కేటాయించిన ప్రతి పైసా నిజమైన లబ్దిదారుడికి చేరాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్మని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మీ ఆలోచనలు మీ సలహాలు తీసుకొని మహబూ బ్‌నగర్‌ను తెలంగాణ రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన తెలి పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, నూరూల్ హాసన్,రఫీక్‌పటేల్, సమద్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ , మోయిస్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



నిజాయితీగా వ్యాపారం చేయండి

నాణ్యత తో కూడిన ప్రొడక్ట్ తయారు చేయ డంతో పాటు గా నిజాయితీగా వ్యాపారం చేయం డని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొ న్నారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణం లోని, పిల్లల మర్రి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్రెన్ ఐస్ ఫాక్టరీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐస్ ఫాక్టరీ యజమానులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనా రిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి మహ్మద్ ఇమ్రాన్, నసీబ్ ఖాన్, తఖి, మోయిజ్, శ్రీనివాస్ యాదవ్, ఇదిరీస్ తదితరులు పాల్గొన్నారు.

తానెం రాజును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం.

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాంచంద్రయ్య

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల పరిధిలోని కాకర్ల పహడ్ గ్రామానికి తానెం రాజును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లౌకికవాదమైన సిద్ధాంతాలతో కూడిన పార్టీ అని పార్టీకి కొన్ని నియమ నిబంధాలు ఉంటా యన్నారు. అది నాయకుడైనా కార్యకర్త అయి నా ఎవరికైనా ఏ వ్యవస్థ అయినా నడవా లంటే కార్యకర్తకైనా నాయకునికైనా ఉండవ లసింది ముఖ్యంగా క్రమశిక్షణ అని అన్నారు. క్రమ శిక్షణ లేనియెడల ఏ వ్యవస్థ అయినా దిగజారిపోతుందన్నారు. కాబట్టి గురువారం కొంతమంది మాట్లాడే మాటలు గాని సోషల్ మీడియా ద్వారా గాని వ్యక్తిగతంగా గాని ఒక నాయకుని ఒక కార్యకర్తను వ్యక్తిగతంగా విమర్శించడం సరైన పద్ధతి కాదని,ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడు కొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. .గురువారం జరిగినటువంటి సమస్యను దృష్టిలో ఉంచుకొని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన తానెం రాజు కాంగ్రెస్ నాయకుడు గురువారం రాత్రి సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ నాయకులను వ్యక్తిగతంగా దూషించడం జరిగిందని పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందున క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరుగుతుంది.తానెం రాజు అనే అతను కాంగ్రెస్ పార్టీ నుండి బహిర్గతంగా తోలగించడం జరుగుతుందన్నారు. గురువారం నుంచి కాంగ్రెస్ పార్టీకి రాజుకు ఎలాంటి సంబంధాలు ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని ఇకపై ఎవరైనా పార్టీ గాని పార్టీ నాయకులకు పై వ్యతిరేకంగా మాట్లాడినచో క్రమశిక్షణ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు..

మసక బారిన రాజకీయాలు

- పారదర్శకత లేకుండా పోయింది
- ఆదర్శనాయకులు పీ. మహేంద్రనాథ్
- సంక్షేమ పథకాలను ఒక్కొకటి అమలు చేస్తాం
- కక్షపూరితమైన దోరణి దూరంగా ఉంటా : కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఎమ్మెల్సీ, మహబూబ్‌నగర్

నేను 45 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నెలకొన్న రాజకీయాలను నిశితంగా పరిశీలిస్తున్నాను. చేసే పనులు, ఇచ్చే హామీలలో పారదర్శకత లేకుండా పోయింది. తెలంగాణలో అధికారం చేపట్టిన తర్వాత కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఒక్కోకటి అమలు చేస్తోంది. నాకు మొదటి నుంచి కక్షపూరిత రాజ కీయాలకు దూరంగా ఉంటాను. నేను రాజకీ యాలలో నిలబడడానికి మాజీ మంత్రి వర్యులు పీ. మహెంద్రనాథ్ అని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన తర్వాత మొదటి సారి నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : కుటుంబ నేపథ్యం వివరాలు చెప్పండి

కూచుకుళ్ల : అమ్మ కొండమ్మ, నాన్న రాం చంద్రారెడ్డి, నాతోడు ఏడు మంది అన్నలు, అక్కలు ఉన్నారు.మాది వ్యవసాయ కుటుంబం.ఇప్పటికీ మేము వ్యవసాయం చేస్తాం.

నవ: రాజకీయాలలో మీరు 45 ఏండ్ల నుండి ఉన్నారు.అప్పటికి ఇప్పటికీ తేడా ఏమైనా కనిపిస్తోందా...


కూచుకుళ్ల : స్పష్టంగా ఉంది. గత రాజకీయాలలో పారదర్శకత, జవాబుదారితనం, నిబద్ధత, చేసే పనులకు ఎక్కడా ఆటంకాలు ఉండేవి కాదు. నేడా పరిస్థితులు లేవు. మీ ఇంటికి నేను వస్తే... ఏమి ఇస్తావు... మాఇంటికి నీవు ఏమి ఇస్తావు అన్న రోజులు వచ్చాయి.ఈ సమాజానికి మనం ఏమి చేశామో ఒక సారి నెమరు వేసుకోవాలి.

నవ: ఇంతటి విపత్కర పరిస్థితుల్లో మీరు రాజకీయాలు ఎలా చేస్తున్నారు.

కూచుకుళ్ల : తప్పదు రాజకీయాలు అంటేనే ఉగాది పచ్చడి లాంటిదిగా ఉంటుంది. సమాజంలో అనేక రుచులు కల్గిన వారుంటారు. నేను గెలిచినా... ఓడినా... నాకోసం పనిచేసిన వారు అనేక మంది ఉన్నారు. వారికోసం పనిచేయాల్సింది. అందుకే వారికోసమే సొంత ఆస్తులు సైతం అమ్ముకొని ప్రజలకు సేవలు చేస్తున్నాం.

నవ : మీవ్యక్తిగతంగా చేసిన సేవలు ఏమిటీ ?

కూచుకుళ్ల : నేను సొంత భూములు ప్రభుత్వ కార్యాలయాలకు ఇచ్చాను. సొంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు చేశాను. ముఖ్యంగా 25 ఏళ్ల నుండి మా సొంత గ్రామమైనా తూడుకుర్తిలో కంటి చికిత్సాలయం నడుస్తోంది.ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి ఇక్కడ చికిత్స చేసి ఉచిత వైద్యం అందిస్తున్నారు.ఇక్కడ మా నాన్న గారి



పేరుమీద భూమి ఇచ్చి ఆస్పత్రి నిర్మాణానికి కృషి చేశాను. ఇక్కడే ఫ్రీగా వివాహాలు, శుభకార్యక్రమాలు చేసుకోవడానికి పంక్షన్‌హాల్ నిర్మాంచాను.మా బార్య పేరుమీద సౌబాగ్య పేరుతో కాలనీ ఏర్పాటు చేశాను.తాడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సొంత డబ్బులతో భూమి కొని ఇచ్చాను. తూడుకుర్తిలో ఉన్నత పాఠశాలను ఏర్పాటుకు సహకరించాను.

నవ: మీరు ఇప్పటి వరకు ఎటువంటి పదువులు నిర్వహించారు?

కూచుకుళ్ల : నేను మొదటి సారి 1981లో తూడుకుర్తి సర్పంచుగా గెలిచాను. అదే ఏడాది సమితి వైస్‌ప్రసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించాను. 1986లో మరోసారి సర్పంచుగా ఏకోగ్రీవంగా ఎన్నికయ్యాను.మండల వైఎస్ ప్రసిడెంట్‌గా పనిచేశాను. 1990లో ఎంటీసీగా గా గెలిచిన ఎంపీపీ అయ్యాను. 1990లో నాగంతో విబేదించిన తర్వాత వైఎస్ పిలుపుతో క్రియాశీల రాజకీయాల్లో పాల్గొ న్నాను. 1999లో పార్టీ టికెట్ ఇవ్వక పోవడంతో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి 37 వేల ఓట్లు సాదించాను. కాంగ్రెస్ అభ్యర్థికి 17 వేల ఓట్లు, టీడీపీ అభ్యర్థికి 52 వేల ఓట్లు వచ్చాయి. నాకు టికెట్ ఇస్తే. గెలిచే అవకాశం ఉండేది. ఆతర్వాత తిరిగి కాంగ్రెస్‌లో చేరాను. 2004లో టీఆర్ఎస్, కాంగ్రెస్ ఒప్పందం వల్ల నాకు టీఆర్ఎస్ నుంచి టికెట్ వచ్చింది. 14వందల తేడాతో ఓడి పోయాను. 2006లో తాడూరు జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచి జడ్పీచైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించాను. 2009లో మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి 4500 వేల ఓట్ల తేడాతో ఓడిపోయాను.నాకు 44 వేల ఓట్లు వచ్చాయి. 2013లో కాంగ్రెస్ ఎమ్మెల్సీగా పోటీ చేసి గెలిచాను.2020లో మరోసారి ఎమ్మెల్సీ గా టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచాను. ఇదంతా నేను జడ్పీ చైర్మెన్‌గా చేసిన సేవల ఫలితంగా ప్రజలు ఆశీర్వదించాను.

నవ : సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం విఫలం అయ్యిందనే విమర్శలు వస్తున్నాయి కదా దీనికి మీరు ఏమంటారు?

కూచుకుళ్ల : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కొన్ని వాగ్దానాలు ఇచ్చిన మాట నిజమే. కాని ప్రభుత్వ ఖజానా బట్టి పథకాలు అమలు చేయాల్సింది. అయినా ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి వాగ్ధానం అమలు చేసి తీరుతాం. రుణమాఫీతో పాటు రైతు బరోసా సైతం త్వరలోనే అమలు చేసి చిత్త శుద్దిని నిరూపించుకుంటాం.

నవ : గత పాలకుల వైఫల్యంపై మీరేమంటారు?

కూచుకుళ్ల : నేను గత పాలకులపై విమర్శలు చేసే నైజం నాకు లేదు.పట్టణంలో రోడ్ల కోసం గుంతలు తీసి పనులు మరిచారు మేము అధికా రంలోకి వచ్చిన తర్వాత రూ. 7 కోట్లతో పనులు చేయిస్తున్నాం.ప్రజలకు అందుబాటులో లేకుండా డీటీఓ కార్యాలయంను 10 కిలోమీటర్ల దూరాన నిర్మించారు.

నవ : మీరు చేసే అభివృద్ధి పనుల గురించి వివరిస్తారా ?

కూచుకుళ్ల: మేము పారదర్శక పాలన అందిస్తా మన్న నమ్మకం మాకు ఉంది. ముఖ్యంగా రోడ్లకోసం రూ. 35 కోట్లు మంజూరు చేయించాం. ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం కోసం 200 కోట్లతో నిర్మిస్తు న్నాం.ఇంద్రకల్,పాలెం,పోతిరెడ్డిపల్లిలో సబ్‌స్టేషన్‌లు నిర్మిస్తున్నాం.16 కోట్లతో బీటీ రోడ్లు నిర్మిస్తున్నాం.

నూతన గృహప్రవేశం, పెళ్లి వేడుకల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ..



నవతెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ మండలంలోని దోనూరు గ్రామానికి చెందిన గొరిగే మహేష్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను బీఆర్ఎస్ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వల్లబురావ్‌పల్లిలో బండారియాదమ్మ గండెల్లి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో హాజరైయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీపీ సుదర్శన్, తాజా మాజీ ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

నత్త నడకగా ఫ్లైఓవర్ పనులు

- ఇబ్బందుల్లో వాహనదారులు
- రోడ్డు దాటాలంటే అర కిలోమీటర్ నడవాల్సిందే..

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలని ప్రజా ప్రతినిధుల అధికారుల కోరికల మేరకు నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ ఫ్లై ఓవర్ పనులను ప్రారంభించింది ప్రారంభించి నెల కావస్తున్నప్పటికీ నత్త నడకగా పనులు జరగటంతో వాహనదారులు కిలోమీటర్ కు పైగా ట్రాఫిక్ జామ్ అవుతున్న తో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.



రోడ్డు అవతలికి ఇవతలికి దాటాలంటే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతం వెళ్లే ప్రయాణికులు ఇరుకు సర్వీ రోడ్డుతో అనేక ఇబ్బందులు పడుతున్నారు కాంట్రాక్టర్ మండల ప్రజలు కోరుతున్నారు భారీ వాహనాల సహితం రోడ్డు దాటాల్సిన పరిస్థితి నెలకొన్నది ఇప్పటికైనా కాంట్రాక్టర్ పనులను వేగవంతం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

విప్లవ జ్వాల ఉద్ధం సింగ్ చమర్

- మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్



నవతెలంగాణ-వనపర్తి

విప్లవ వీరుడు ఉద్ధం సింగ్ చమన్ అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్ అన్నారు. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో సర్దార్ ఉద్ధం సింగ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజారాంప్రకాష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్యం కోసం తెల్ల దొరల గుండెల్లో తుటాలు దింపిన భారతమాత ముద్దుబిడ్డ సర్దార్ ఉద్ధం సింగ్ చమర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిరాజాచారి, నరసింహాశర్మ, చిలుక రవి, మండ్ల దేవన్న నాయుడు, బాలేమియా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని పేదలకు నిబంధనలు పెట్టడం సరికాదు

- తె.వ్య.కా.స. జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్

నవతెలంగాణ -ఆత్మకూర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో భాగంగా భూమిలేని పేద కుటుంబాలకు అందించే చేయూత పథకంలో అనేక నిబంధనలు పెట్టడం సరికాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉండి ఏడాదిలో 100 రోజుల పనులు పూర్తి చేసిన కుటుంబాలకు మాత్రమే చేయూత పథకం కింద ఏడాదికి రూ.12వేలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం వల్ల తెలంగాణలో లక్షలాధి కుటుంబాలకు ఈ పథకం అందక నష్టపోతారని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో చేయూత పథకానికి దరఖాస్తు చేసిన ప్రతి కుటుంబానికి, జాబ్ కార్డు ఉన్నా లేకున్నా భూమిలేని కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు నగదు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు కార్డుల్లో పేర్లు చేర్చేందుకు అవకాశం కల్పించాలన్నారు.

స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు జబ్బార్



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంతో పాటు నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎండి.జబ్బార్ డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై రిలే నిరాహార దీక్షలు టౌన్ కమిటీ సభ్యులు రమేష్ ఆధ్వర్యంలో టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి, డి.కురుమయ్య, ఏ లక్ష్మి, సాయిలీల దీక్ష చేపట్టగా ఎండి జబ్బార్ గురువారం ప్రారంభించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం ఆవాజ్ యోజన పథకం కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్లాటు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు తక్షణమే భర్త చనిపోయిన వారికి అదేవిధంగా అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలన్నారు. వనపర్తి పట్టణంలో పాత బస్టాండును పున ప్రారంభించాలని, అక్కడుండె చిరు వ్యాపారులకు సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణంలో రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, రోడ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. దళితులకు స్మశాన వాటికకు రెండు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు, జి. గట్టన్న, జి ,మదన్ ,జిల్లా కమిటీ సభ్యులు, ఎ. లక్ష్మి, సాయి లీల, ఉమా, మన్యం, రత్నయ్య, మహేష్, రాబర్ట్, సి, పుల్లయ్య, రేణుక, భరత్ కుమార్ గౌడ్, మోహన్, సెసమ్మ ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు
- రెండో రోజు కొనసాగిన దీక్ష

నవతెలంగాణ-పాన్‌గల్

ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, సమస్యలను పరిష్కరించే వరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. పాన్‌గల్ మండలం రేమద్దుల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలను రెండో రోజు గురువారం మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించక పోవడంతో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. వనపర్తి జిల్లాలో ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, కార్మికులు, పేద రైతులు, దళిత, గిరిజనులు వివిధ సమస్యలతో సతమత అవుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సంఘాలతో పాటు సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. పార్టీ మండల కార్యదర్శి ఎం.బాల్యనాయక్ మాట్లాడుతూ పాన్గల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా కల్పించాలంటూ జనవరి 6వ తేదీన ప్రజా పాలన సందర్భంగా వేల దరఖాస్తులు అధికారులకు అందజేశారన్నారు. సంవత్సరం గడిచినా ప్రభుత్వం సమస్యను పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం రిలేదీక్షలు చేపట్టినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరాహార దీక్షలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, భగత్, ఎండి.ఖాజా, మల్లేష్, కే.వెంకటయ్య, బాల్‌రెడ్డి, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

క్రీడలతో మానసికోల్లాసం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు కిట్ల పంపిణీ



క్రీడాకారులు, నిర్వాహకులతో చిన్నారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

క్రీడలతో మానసిక ఉల్లాసం పొందడంతో పాటు భౌతిక ధృఢత్వం ఏర్ప డుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు పట్టణంలోని కేఎల్ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కే.కృష్ణ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల కిట్ల పంపిణీ కార్యక్రమానికి చిన్నారెడ్డితో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, సింగిల్ విండో అధ్యక్షుడు గౌని కోదండరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రీడా రంగంలో రాణించిన వారు విద్యారంగంలో సైతం రాణిస్తారన్నారు. క్రీడలకు సంబంధించి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సహదేవుడు, మన్యం, ముస్తాక్, కృపాకర్‌రెడ్డి, క్రీడాభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు జీపీ కార్మికుల టోకెన్ సమ్మె

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



సమావేశంలోమాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

నవతెలంగాణ -వనపర్తి

గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్క రించాలంటూ శుక్ర, శనివారం టోకెన్ సమ్మె నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీఐటీ యూ కార్యాలయంలో గురువారం ఎం.రాజు అధ్యక్షతన సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పుట్ట ఆంజ నేయు లు హాజరై మాట్లాడుతూ మర్రికుంటలోని కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవా రం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న సమ్మెకు జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండవ పీఆర్సి పరిధిలోకి గ్రామ పంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51ని సవరించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత కేటగిరి లన్నింటిని కొనసాగించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని, అర్హులైన సిబ్బందిని ప్రమోషన్లు కల్పించాలని పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడా వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీల అవసరాల ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, చనిపోయిన, అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబాల సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వం దిగివచ్చేదాకా దశల వారి ఉద్యమాలకు సిద్ధం కావా లని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్, ,గంధం మదన్, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా తిరుపతయ్య యాదవ్



తిరుపతయ్యయాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న రాచాల

నవతెలంగాణ-పెబ్బేరు

బీసీ పొలిటికల్ జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపతయ్య యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతుల మీదుగా తిరుపతయ్య యాదవ్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యతలు అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభల గోడ పత్రిక విడుదల



గోడ పత్రికలు విడుదల చేస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ -వనపర్తి

నల్గొండ పట్టణంలో ఈనెల 28 నుండి 30 వరకు జరిగే టీఎస్ యూటీఎఫ్ ఆరవ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం వనపర్తి పాలిటెక్నిక్ ఆవరణంలో జిల్లా నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి. కృష్ణయ్య మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ మహాసభల్లో విద్యారంగా ప్రతిష్టత కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, బలోపేతం కోసం చర్చించనునట్లు వారన్నారు. మహాసభలకు హాజరై ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు ఓడి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు బి.వెంకటేష్ ,హమీద్, పి.శ్రీనివాస్ గౌడ్, టి.తిమ్మప్ప లక్ష్మణ్ నాయక్, బక్కన్న, సూరయ్య, అయోధ్య రాములు, జి.కృష్ణ, నరసింహ, జే.గంగన్న, అక్బర్, గోపాల్, టీకే ప్రవీణ్, చిన్న స్వామి, అర్జున్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే యెన్నం పరామర్శ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్‌కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు గురువారం తిమ్మాజిపేట మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించి జంగిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మర్రి జనార్దన్‌రెడ్డిని పరామర్శించిన వారిలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మర్రి జంగిరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ లక్ష్మన్న కుమారుడు జి.ప్రవీణ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ బీఆర్ఎస్ నాయకులు గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నగదు అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ అరుణ మధు, మాజీ ఎంపీటీసీ లావణ్య మొగులన్న, వీరాస్వామి, రాములు యాదవ్, భారత్‌రెడ్డి, బీచుపల్లి, నీలం గోవర్ధన్, రాజు, రాముడు, ఆనందరాముడు తదితరులు ఉన్నారు.

శివుని గుట్ట ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణ కమిటీకి విరాళం అందజేస్తున్న దాతలు

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్ర సమీపంలోని శివుని గుట్ట ఆలయ నిర్మాణాలకు మండల కేంద్రానికి చెందిన పలువురు గురువారం విరాళాలు అందజేశారు. మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ రూ.20వేలు, మాజీ వార్డు సభ్యులు జంగిల్ యాదగిరి, శేఖర్, నాన్‌రెడ్డి, రంగయ్యలు రూ.10వేల చొప్పున, ఎల్ఐసీ తిరుపతి నాయక్, సాకలి అంజయ్య, శ్రీశైలం, గొడుగు శ్రీనులు రూ.5వేల చొప్పున ఆలయ నిర్మాణ కమిటీకి విరాళం అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణాలకు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు ఆదివారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా పొలికపాడు గ్రామానికి చెందిన బొల్లె నాగయ్యతో పాటు మరి కొందరు నైనోపల్లి మైసమ్మ దర్శ నానంతరం మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేశారు. అందులో కొంత మంది మద్యం తాగినట్లు గుర్తించి కేసు నమోదు చేసి గురువారం కొల్లాపూర్ కోర్టులో హాజరు పరుచగా న్యాయమూర్తి జ్యోత్స్న బొల్లె నాగయ్యకు రెండు రోజులు జైలు శిక్ష, రూ.2వేల జరిమానా మరికొంతమందికి జరిమాన విధించి నట్లు ఎస్సై తెలిపారు.

పేద ప్రజలు, శ్రమజీవులకు అండ కమ్యూనిస్టులే

- కమ్యూనిస్టులు ఏకం కావాలి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలనరసింహ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పేద ప్రజలు, శ్రమ జీవులకు కమ్యూనిస్టులే అండ అని జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.బాలనరసింహ అన్నారు. గురువారం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో సీపీఐ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుండి నాగర్‌కర్నూలు పట్టణ పురవీధుల మీదుగా బస్టాండ్ వరకుభారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా సిపిఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు హెచ్.ఆనంజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం.బాలనరసింహ మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి 100 సంవత్సరాలు నిండిన చారిత్రాత్మకమైన సందర్భంలో కమ్యూనిస్టులు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. గడిచిన 100 సంవత్సరాల్లో భారత రాజకీయ ముఖచిత్రం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొందన్నారు. కులం, మతం, ప్రాంతం భాష అనేక అంశాలపై ప్రభావితమై దేశంలోని రాజకీయ పార్టీలు అనేక పరిణామాలు సృష్టించాయని కానీ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పేద ప్రజలు, శ్రమజీవులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. రవి అస్తమించని సామ్రాజ్యం అని విర్రవీగిన బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొటే స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ అగ్ర భాగాన నిలిచిందన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ,రాంప్రసాద్ బిస్మిల్లా ఖాన్ చంద్రశేఖర ఆజాద్ చంద్ర రాజేశ్వరరావు రణధీర్ పిసి జోషి ఇంద్రజిత్ గుప్తా ఏబీ వర్ధన్ సురవరం సుధాకర్ రెడ్డి లాంటి అనేకమంది మార్క్సిస్టు మేధావులు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి తమల జీవితాంత ధారపోశారని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసువులు వాసిన అనేకమంది కమ్యూనిస్టు యోధులకు వాళ్ళు నివాళులర్పించారు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం 100 సంవత్సరాలు నవ యువకుల్లాగా ముందుకెళ్తున్నటువంటి ఈ శుభ సందర్భంలో దురదృష్టవశాత్తు 60 సంవత్సరాల క్రితం చీలిపోయిన కమ్యూనిస్టు ఉద్యమం మళ్లీ ఏకతాటిపై కొచ్చి దేశంలో కులం మతం ప్రాంతం పేరుతో విద్వేషాలు జరుగుతున్నటువంటి ఈ తరుణంలో ప్రజలు రక్త మాంసాలలో ధారాబోసి సంపాదించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రభుత్వాలు అప్పనంగా ప్రవేటు కంపెనీలకు అప్పగిస్తున్నటువంటి ఈ తరుణంలో వాటి రక్షణ కోసం కమ్యూనిస్టులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు 18 సంవత్సరాల యువకులకు ఓటు హక్కు కావాలని బ్యాంకుల జాతీయ కరణ ఆర్టీసీ జాతీయ కరణ సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ల ముసలి వాళ్లకు వృద్ధాప్యదులకు పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలన్నిటికీ శ్రీకారం చుట్టింది కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం 2004లో యూపీఏ ప్రభుత్వంలో భాగ్యస్వములైన కమ్యూనిస్టు పార్టీలు 62 మంది పార్లమెంటు సభ్యుల బలం ఉండి 22 మంది మంత్రివర్గ ఇస్తామని యూపీఏ ప్రభుత్వ పెద్దలు చెప్పిన అది కాదని సమాచార హక్కు చట్టాన్ని గృహహింస చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని ఇలా చారిత్రాత్మకమైనటువంటి అనేక ప్రజలకు పోయే కరమైనటువంటి చట్టాలు రావాలని పట్టుబట్టి వాటిని సాధించడం జరిగింది. దేశంలో దున్నేవాడికే భూమి కావాలని స్విచ్ బ్యాంకులో దాచుకున్న బడా బాబుల నల్లధనం అంతా వెలికి తీయాలని పార్లమెంట్లు ఘనమిప్పింది కమ్యూనిస్టులు అన్నారు పారిశ్రామికంగా వెనుకబడ్డ మహబూబ్నగర్ జిల్లాలో పారిశ్రామిక ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని యువతకు ఉపాధి కల్పించాలని జిల్లాలో విద్యావ్యవస్థలో నిర్మించాలని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అందుకోసం ప్రజలకై వాళ్ళు ఇచ్చిన హామీలను అమలుకై నిత్యం ప్రజల మధ్య ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ మరో రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, కే ఏసయ్య, ఆర్ ఇంద్ర, పి విజయ, ఈర్ల చంద్రమౌళి, పార్టీ జిల్లా సమితి నాయకులు శంకర్ గౌడ్, కృష్ణాజి, రవీందర్, బొల్లెద్దుల శ్రీనివాస్, శివశంకర్, బండి లక్ష్మీపతి, కిరణ్, ప్రేమ్ కుమార్, ఆలేరు అంజి, మధు గౌడ్ ఖాజా, జి కురుమయ్య, మంగంపేట శీను, బిడ్డ శ్రీనివాసులు, శివకుమార్, తుపాకుల వెంకటేష్, మల్లయ్య, గోపాల్, కృష్ణయ్య, కేశవులు, రవీందర్ చారి, తదితర నాయకులు పెద్ద ఎత్తున ప్రజాసంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com



సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆయన తెలిపారు. 16వ రోజు సందర్భంగా సమ్మె శిబిరంలో పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 16 రోజులుగా సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను తక్షణమే పిలిచి చర్చలు చేయాలని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో ఉద్యోగులు సమ్మెలో ఉన్నారని పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్తుందా అని, ఇలా ఉంటే పేద పిల్లలకు విద్య ఎలా అందుతుందని విమర్శించారు. ఎన్నికలకు ముందు సమ్మెలో ఉన్న వీరికి అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమస్యల పట్ల చొరవ చూపకపోవడం విచారకరమని, వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, జిల్లా నాయకులు అశోక్, మధు, అంతటి కాశన్న, తారాసింగ్, సత్యనారాయణ, శివరాం, కురుమయ్య సమ్మెకు సంఘీభావం తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలలో ఆడిట్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఇటీవల జరిగిన టీఎస్ యూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా మహాసభలలో బడుకల నారాయణ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఎండీ.రబ్బానీ పాషా టీఎస్ యూటీఎఫ్ 'ఎఫ్‌డబ్ల్యూఎఫ్' రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేస్తూ అనునిత్యం విద్యారంగ సమస్యలపై, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పని చేస్తామని అన్నారు.

యూటీఎఫ్ విద్యా వైజ్ఞానిక సదస్సును విజయవంతం చేయాలి

- యూటీఎఫ్ మండల ఎండీ.గౌస్ బాషా



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఈనెల 28, 29, 30వ తేదీలలో నల్గొండలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర విద్యా వైజ్ఞానిక సదస్సు ఉంటుందని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.గౌస్ పాషా, డి.మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యాన్ని విద్యా శాఖ కల్పించిందని వారు తెలిపారు. కావున అందరూ ఉపాధ్యాయులు సదస్సుకు తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పొట్లపల్లి మహేష్ బాబు, నాగపురి చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, మండల గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, రాజు, లక్ష్మీపతి, పరమేశ్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులే గొప్ప మార్గదర్శకులు

- విశ్రాంత డీఈఓ డాక్టర్ శివార్చక విజయ్ కుమార్



నవతెలంగాణ-బిజినేపల్లి

విద్యార్థుల భవితకు మహనీయులే గొప్ప మార్గదర్శకులని విశ్రాంత డీఈఓ డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ అన్నారు. గాంధేయ సంస్థల ఆధ్వర్యంలో విశ్రాంత డీఈఓ అక్టోబర్ 2న జోగులాంబ దేవాలయం నుంచి, ప్రారంభించిన 'బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర' ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వంద రోజులు వెయ్యి కిలో మీటర్ల పాదయాత్ర గురువారం ఉయ్యాలవాడ, పాలెం మీదుగా బిజినపల్లి చేరింది. విజయ కుమార్ నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జీవి.రామకృష్ణ, గాంధీ స్మారక నిధి ప్రతినిధి జి.మురళీధర్ రావు, జ్ఞాన వికాస భారతి వ్యవస్థాపకులు, బ్రహ్మచారులకు పాలెంలో ఘన స్వాగతం పలికారు. యాత్రా సందర్భంగా ఉయ్యాలవాడ ఎంజీపీటీ గురుకుల పాఠశాల, బిజినపల్లి కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలే మనకు మన జాతికి యావత్ ప్రపంచానికి శరణ్యమన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలను విద్యార్థులు చదవాలన్నారు. ప్రధానంగా ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం, మత్తు మందువాడ కాలను నివారించడం, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుట, నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కృషి చేయడం వంటి తదితర ఆశయాల సాధనకై విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం తేవడమే లక్ష్యంగా పాద యాత్ర నిర్వహిస్తున్న ట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గోపాల్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసగౌడ్, గంధం వెంకటేష్, శివకుమార్, బాలరాజు, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, శివ, గణేష్, చంద్రశేఖర్, జగదీష్, నాగిరెడ్డి, రామకృష్ణ, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

2025 జూలై నాటికి కేఎల్ఐ పనులు పూర్తి చేయాలి..!

- కేఎల్ఐ రైతు జేపీసీ చైర్మన్ బండెల రామచంద్రారెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి

2025 జూలై నాటికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు నూటికి నూరు శాతం పూర్తి చేయాలని కేఎల్ఐ రైతు జేపీసీ చైర్మన్ బండెల రామచంద్రారెడ్డి ప్రభుత్వానికి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించి దాదాపు 20ఏళ్లు దాటినప్పటికీ పనులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో చేపట్టలేదని తెలిపారు. ఈ ఏడాది వేసవికాలంలో ప్రాజెక్టు మొత్తం పూర్తి చేయాలని కోరారు. ప్రధాన కాలువ లైనింగ్, డిస్ట్రిబ్యూటరీ పనులు మొత్తం పూర్తి చేసి, భూసేకరణ, కాలువల నిర్మాణం లైనింగ్ పనులు చేపట్టాలని కోరారు. భూసేకరణకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలు రైతులకు వెంటనే చెల్లించాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన పనుల బిల్లు బకాయిలు ఏమైనా ఉంటే, కలిపి ఎంత మొత్తం అవసరమవుతుందో, ఇంజనీరింగ్ అధికారుల అంచనాల ప్రకారం ప్రభుత్వం ముందు ఉంచి, మంజూరు చేయించి 2025 జూలై నాటికి మొత్తం ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎత్తిపోతల పథకం సాగునీటి కోసం అనేక గ్రామాల రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉమామహేశ్వర ప్రాజెక్టు డిజైన్ మార్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- రైతుల భూములు కోల్పోకుండా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి
- ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు భూమియే ఇవ్వాలి



నవతెలంగాణ - బల్మూరు

ఉమామహేశ్వర ప్రాజెక్టు డిజైన్ మార్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం)మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బల్మూరు మండలంలో నిర్మాణం చేసే ఉమామహేశ్వర రిజర్వాయర్ ప్రాజెక్టును ప్రభుత్వం రైతుల భూములు కోల్పోకుండా డిజైన్లు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ప్రాజెక్టులో రైతుల భూములు కోల్పోవాల్సి వస్తే తిరిగి రైతులకు భూములు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమామహేశ్వర రిజర్వాయర్ ప్రాజెక్టులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళితుల భూములు అత్యధికంగా కోల్పోవాల్సి వస్తుందని బల్మూరు మండలంలో నాలుగు టీఎంసీల సామర్థ్యంతో నిర్మాణం చేస్తున్నటువంటి ప్రాజెక్టును ఆయా మండలాలకు నీటి నిలువ కోసం నిర్మాణం చేస్తున్న ప్రాజెక్టులో అటవీ భూములు ఉన్న ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ను ఒప్పించి తీసుకొని నిర్మాణం చేస్తే రైతుల భూములు కోల్పోకుండా ఉంటాయని గుర్తు చేశారు. భూమి జీవనాధారంగా గడుపుతున్నటువంటి కుటుంబాలకు శాశ్వతంగా భూములు కోల్పోవాల్సిన దుస్థితి ఈ ప్రాజెక్టులలో ఏర్పడుతుందని, అట్లాంటి వారికి ప్రభుత్వమే భూములు కోల్పోతున్న రైతులను గుర్తించి భూమిగా పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని భరోసానిచ్చారు. బల్మూరు మండలంలో రిజర్వాయర్‌తో పాటు కాలువల కోసం సర్వేలు చేపడుతున్నారని ఆ కాలువలు తొవ్వాల్సిన భూములలో ఆ రైతుల అనుమతి లేకుండానే భూములలో సర్వేలు నిర్వహిస్తున్నారని ఈ రైతుది ఎంత భూమి కోల్పోతుందో కూడా రైతులకు స్పష్టత లేదన్నారు. అట్లాంటి విషయంలో నేరుగా రైతులకు అధికారికంగా చెప్పాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. ఇచ్చే పరిహారం కూడా రైతులకు తెలియపరచాలని లేనిచో బల్మూరు మండల కేంద్రంలో రైతులందరిని సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్ పాల్గొని మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని ప్రాజెక్టు కోసం ఇస్తున్నటువంటి భూముల రైతుల విషయంలో రైతుల పక్షాన అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ప్రాజెక్టు విషయంలో రైతులకు పూర్తిగా అవగాహన కల్పించిన అనంతరమే ప్రాజెక్టుపై పనులు చేపట్టాలని భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమియే ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండీ.లాల్ మొహమ్మద్, ఆంజనేయులు, బాలు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

గ్రామ పంచాయతి కార్మికుల ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డీ.ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం మండల గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జిల్లా కోశాధికారి చిట్టెమ్మ అధ్యక్షతన మండల గ్రామపంచాయతీ కార్యాలయావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీల్లో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడంతో కార్మికులు కడుపు మార్చుకొని ఆరు నెలల నుంచి కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు రాకుంటే వాళ్ళు ఎలా జీవిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తుందని ఆయన ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, ప్రమాద బీమా సౌకర్య రూ.10లక్షలు చెల్లించి, కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30వేలు ఇచ్చి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కృష్ణయ్య, లక్ష్మి, కాసిం, ఈశ్వరమ్మ, రజిత, చిన్న నరసింహ, అమ్ములమ్మ, చందు, ఈశ్వర్, బాలరాజు, దేవమ్మ, చెన్నమ్మ, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వరి పంట సాగు కోసం చెత్త తొలగింపు

- రైతులకు సహకరించిన మత్స్యకారులు, యువకులు
- మండల ప్రజల హర్షం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని పెద్ద చెరువు కింద వరి పంట సాగు కోసం రైతులకు గ్రామ మత్స్యకారులు, యువకుల సహకారంతో సాగు సహకారం అయిందని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బి.సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతులు ఎంతో ఉత్సాహంగా ఐదు సంవత్సరాల తర్వాత వరి నాటడానికి వరి నారు తయారు చేసుకున్న తరుణంలో పెద్ద చెరువు తూము దగ్గర చెత్తాచెదారం ఇరుక్కుని నీళు రాక సాగుకు ఇబ్బంది జరగడంతో గమనించిన గ్రామ మత్స్యకారులు, యువకులు స్థానిక నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కె.రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులను ఆదేశించడంతో ఇరిగేషన్ డీఈ, ఏఈలు 4 రోజుల నుంచి ఇక్కడే ఉండి ఆ చెత్తను తొలగించడంలో కృషి చేశారని గత సంవత్సరం కూడా మత్స్యకారులు రూ.42వేలు వెచ్చించి హిటాచి, జేసీబీ సహాయంతో కాలువ తీసి చెత్తాచెదారం తొలగించినట్లు తెలిపారు. గురువారం కూడా గ్రామ మత్స్యకారులు భాషమోని బుగ్గయ్య, టప్ప చంద్రయ్య, భాషమోని తిరుపతయ్య, భాషమోని శివ, బొమ్మసాని రాముడు, కటికర్ల శ్రీను, భాషమోని రాజు, గ్రామ యువకులు వారణాసి శ్రీనివాసులు, నాని, ఎల్లస్వామి, గుగ్గిళ్ళ ప్రకాష్, దేవదానం, కుమ్మరి నారాయణ, రెడ్డపాకుల ఆలీబాబా సహకారంతో సాగు సహకారం కావడంతో మండల ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల చూపు సుంకిరెడ్డి వైపు

- మానవులలో మహనీయులు వీరే
- సుంకిరెడ్డి సేవలు చిరస్మరణీయం
- ప్రజల మన్ననలను పొందుతున్న సుంకిరెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పూవు పుట్టగానే పరిమళిస్తోందన్న మాట ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డిని చూస్తే.. మనకు తెలుస్తోంది. ఎవరైనా పది రూపాయలు ఇవ్వడానికి పదిరకాలుగా ఆలోచిస్తారు. రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు ఆశించి సేవలు చేసేవారిని మనం చూస్తాం. మూడేళ్ల నుంచి ఆయన ఐక్యత పౌండేషన్ ద్వారా చేసే సేవలు బడుగు బలహీన వర్గాల వారి జీవితాలలో వెలుగులు నింపాయి. అనడంలో అతిశయోక్తి కాదు. తనకు రెండు సార్లు ప్రజల నుంచి ఎమ్మెల్యేగా నిలబడాలని కోరినా అధిష్ఠానం నిర్ణయం మేరకు ఎమ్మెల్యే కావాలన్న కోరికను తృణప్రాయంగా వదులుకున్నారు. అయినా మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం ఆయన అహర్నిషలు కృషి చేశారు. ఆయన సేవలు చూస్తుంటే మానవులలో మహనీయులు అంటే ఇలాగే ఉంటారేమో అనిపిస్తోంది. ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలు ఈ ప్రాంత ప్రజలకు తెలిసినవే. ఐక్యతా పౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో కోట్లు ఖర్చు చేసి ప్రజా సేవలు అందిస్తున్నారు. ఇటీవల రూ.కోటి పెట్టుబడితో శంకర నేత్రాలయ ద్వారా కంటి పరీక్షలు చేసి ఉచిత అద్దాలు, పరీక్షలు నిర్వహించారు. కంటి వెలుగు పొందిన వారు ఆయనను దీవిస్తూ.. మీకు మరింత శక్తి రావాలి.. మిమ్ములను ఒక ప్రజాప్రతినిధిగా చూడాలని దీవెనలు అందిస్తున్నారు. ఇక కొత్త ఆలయాలు, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటిని పునర్నిర్మాణం చేస్తున్నారు. మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయాన్ని నిర్మించడానికి రూ.6కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటికీ అంబులెన్సుల సౌకర్యం ఏర్పాటు చేశారు. ఉద్యోగమే లక్ష్యంగా కృషి చేస్తున్న నిరుద్యోగులకు శిక్షణ ఏర్పాటు చేశారు. పోలీస్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న వారి బట్టలు, బూట్లతో పాటు వారికి శిక్షణతో పాటు భోజన ఏర్పాట్లు సైతం చేశారు. మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఏర్పాటు చేశారు. ప్రధానంగా అత్యంత పేదరికంతో కూడిన కుటుంబాలకు సొంతింటి నిర్మాణం చేయించారు. గ్రామాలకు సీసీ రోడ్లు, పాఠశాలలకు మౌళిక వసతులు ఏర్పాటు చేశారు.ప్రధానంగా తాగునీటి సౌకర్యం కల్పించారు.

రాజకీయాల కతీతంగా..

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సుమారు మూడేళ్లుగా ఎవరికి ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉంటూ.. భరోసా ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అయినా.. సేవాతత్పరతలో పార్టీలని చూడకుండా సేవలందిస్తున్నారు. ఈయన సేవలు ఉమ్మడి జిల్లాలోనే ప్రశంసలు పొందుతున్నాయి. రాజకీయాలు పదవులే లక్ష్యంగా సేవలు చేసే నేటి కాలంలో ఎటువంటి పదవి రాదని తెలిసి కూడా ఉన్నత సేవలు అందిస్తున్నారు. టాస్క్ సీఓఓగా ఉండి అందులోనూ.. అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చే విధంగా ఇక్కడి యువతను అగ్రదేశంలో పరిచయం ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఆర్థిక హార్థిక సహకారం పొందిన వారు ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుంటే.. సేవ మరింత అధికంగా అందుతుందని ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో జూపల్లి యువసేన తాలూకా నాయకులు శివ రాజేశ్వరరావు, కొత్తపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిత్రనాథ్(రాకేష్) ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి అర్హులైన వారిని ఎన్నిక చేసి యాప్‌లో డౌన్‌లోడ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు

- డ్రగ్స్ అమ్మకాలపై డేగ కన్ను
- మైనింగ్ రెవెన్యూ, పార్టుమెంట్ల సహకారంతో ఇసుక రవాణాకు చెక్
- అధికారులు, నాయకుల సహకారంతో ముందుకు
- షీ టీమ్‌తో ముష్కరులకు కట్టడి
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాధ్

నవ : మీ కుటుంబ నేపథ్యం ఏమిటి చదువు వివరాలు చెప్పండి?

ఎస్పీ : మా అమ్మ శోభా, నాన్న రఘునాథ్ గైక్వాడ్. ఒక సిస్టర్, అన్న ఉన్నారు. వారంతా వెల్ సెటిల్. మాది వ్యవసాయ కుటుంబం. నేను పది, ఇంటర్ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివాను. డిగ్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ పూణెలో పూర్తి చేశాను. మొదట ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేశాను. 2018లో ఐపీఎస్‌లో సెలక్ట్ అయ్యాను. మొదట వరంగల్ తర్వాత పెద్దపల్లిలో డీఎస్పీగా ఉండి ఆ తర్వాత నాగర్‌కర్నూల్ ఎస్పీగా ఇక్కడికి వచ్చాను.

నవ : ఇక్కడికి వచ్చిన తర్వాత ఎలా అనిపిస్తోంది?

ఎస్పీ : నేడు ఇక్కడికి వచ్చిన తర్వాత ఏడాది పాటు ఎన్నికలు ఉన్నాయి. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు జరిగాయి. ఎక్కడా ఏ చిన్న సమస్య రాకుండా చూశాను. ఈ ప్రాంత ప్రజలు బాగా సహకరిస్తున్నారు. పోలీసులకు ప్రజల సహకారం ఉంటే ఎంతటి నేరస్తులనైనా పట్టుకొని బాధితులకు న్యాయం చేసే అవకాశం ఉంది.



నవ : ఇక్కడ జరుగుతున్న హత్యలు డ్రగ్స్ కేసలపై మీ అభిప్రాయం ఏమిటి?

ఎస్పీ : ఇక్కడ జరిగే ప్రతి హత్య కేసును మా సిబ్బంది చేదిస్తున్నారు. డ్రగ్స్ కేసులు జరగకుండా యువతకు అవగహన కల్పిస్తున్నాం. విచారణ ద్వారా ఎంతటి పెద్ద కేసులనయినా చేదిస్తున్నాం.

నవ : ఎమ్మెల్యే, ఎంపీలు నాయకుల సహకారం ఎలా ఉంది?

ఎస్పీ : ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సహకారం బాగానే ఉంది. మా విధులలో వీరు జోక్యం చేసుకోవడం లేదు. ఏదైనా సలహాలు సూచనలు ఇస్తే.. పాటిస్తున్నాం.

నవ : ఇసుక అక్రమాలపై మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్పీ : ఇసుక అక్రమాల విషయంలో మైనింగ్, రెవెన్యూ పోలీసల సమన్వయంతో నియంత్రణ జరగాలి. ముఖ్యంగా పోలీసులు శాంతిభద్రల సమస్య వచ్చినప్పుడు మాత్రమే వారి అవసరం ఉంటుంది. ఇసుక అక్రమాలు జరగకుండా చేసే ఎటువంటి నిర్ణయాలు అయినా పోలీసు శాఖ పాటిస్తుంది.

నవ : అసాంఘీక కార్యక్రమాలపై మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్పీ : జిల్లాలో జరుగుతున్న అసాంఘీక కార్యక్రమాలపై మా పోలీసు సిబ్బంది నిఘా పెంచారు. ముఖ్యంగా మహిళలపై జరిగే దాడుల విషయంలో షీ టీమ్‌లు కృషి అభినందనీయం. డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారయి. ప్రధాన రహదారులతో పాటు ముఖ్య నగరాలు గుర్తించి పొంతాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం.

నవ : మీ అభిరుచులు ఏమిటి?

ఎస్పీ : నాకు చిన్ననాటి నుండి ఆటలు అంటే చాలా ఇష్టం. ముఖ్యంగా టెన్నీస్, కబడ్డీ, క్రికెట్ ఆటలు అంటే ఇష్టం. చిన్నతనం నుండే సోషల్ సర్వీసు చేయడం ఇష్టం. అమ్మ నాన్ననే నాకు ఆదర్శం. వారు చెప్పిన మాటలు, చూపిన ఆదర్శం నన్ను ఇంతటి వాడిని చేసింది. నాకు శాఖా, మాంసాహారం అంటే మహాఇష్టం. మా సొంత రాష్ట్రం మహారాష్ట్రం అంటేనే నాకు ప్రీతి. ముఖ్యంగా ప్రతి పౌరుడు బాద్యతగా మెలిగి రాజ్యంగ బద్దంగా నడుచుకుంటే ఆరోగ్యదాయకమైన సమాజం ఏర్పడుతుంది.

ప్రజలు సహకరిస్తే.. శాంత్రి భద్రతలను పరిరక్షణలో మా పోలీస్ సిబ్బంది ఎంతటి కేసులను అయినా చేదిస్తాం. డ్రగ్స్ అమ్మకాలు మొదలుకొని అసాంఘీక కార్యక్రమాల దాక ఏ ఒక్కటి ఉదాసీన వైఖరితో వదలిపెట్టం. ముఖ్యంగా రెవెన్యూ మైనింగ్ పోలీసు శాఖల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అరికడితే మంచి పలితాలు వస్తాయి. ఇందులో ఏ ఒక్క శాఖ సరిగ్గా పనిచేయకపోయినా.. ఇసుక అక్రమాలు చోటు చేసుకుంటాయి. షీటీమ్ సహకారంతో మహిళలపై హత్యలు,అత్యాచారాలను అరికడుతున్నాం. ఇంకా ప్రజలు సహకరిస్తే జిల్లాలో శాంతి బద్రతలతో పాటు ప్రజలు స్వేచ్ఛగా తిరిగేందుకు మా శాఖా పరంగా కృషి చేస్తామని నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ
4
నారాయణపేట-గద్వాల
శుక్రవారం | డిసెంబర్ 27, 2024 | www.navatelangana.com

వెనక బడిన ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణత అభియాన్



- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

మహబూబ్‌నగర్ డెస్క్ : మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి సంపూర్ణత అభియాన్‌ను ప్రారంభించడం జరిగిందని, అధికారులు చిత్త శుద్ధితో కృషి చేసి అభివృద్ధి కి సహకరించాలని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గురువారం నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలో కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సందర్శించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ శాలం,ట్రైనీ కలెక్టర్ గరిమా నర్లా లు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత ఎంపీ డీకే అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ పిల్లలను ఊరి పేరు,మండలం,జిల్లా పేరు అడిగి వారితో జవాబు రాబట్టారు.సెంటర్ లో ఎంత మంది పిల్లలు ఉన్నారని, అందులో శ్యాం మ్యాం పిల్లలు ఎంతమంది అని టీచర్ ను అడిగి తెలుసు కున్నారు. పిల్లల ఆట వస్తువులను చూశారు. పిల్లలికి ఇచ్చే పౌష్టికాహారాన్ని పరిశీలించారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్ ను అడగడంతో ఫర్నీచర్ అవసరమని, నీటి సమస్య ఉందని టీచర్ తెలిపారు. అధికారులకు చెప్పి ఫర్నీచర్ ను సమకూర్చుతానని, నీటి సమస్యను పరిష్కారింప చేస్తామని చెప్పారు. వంటగది శుభ్రంగా ఉందని,గర్భిణీలకు అందించే ఆహారం ఎలా ఉంటుందని ఆరా తీశారు.అక్కడే ఉన్న ఐదుగురు గర్భిణీలకు సీమంతంలో భాగంగా పండ్లు,పసుపు, కుంకుమ,గాజుల కిట్టును అందజేశారు. ఇద్దరు చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. కిచెన్ గార్డెన్ ఏ ఏ కూరగాయలు పండిస్తారని అడిగారు.పూల మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, రోజుకు ఎంతమంది రోగులు వస్తారని,ఎమర్జెన్సీ పెసెంట్లను ఎక్కడికి రెఫర్ చేస్తారని అడిగి తెలుసుకున్నారు.మందులన్ని అందుబాటులో ఉన్నాయా?అన్ని రికార్డులు సక్రమంగా లేదా ?ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు.ఎమర్జెన్సీ రోగులను 108 వాహనంలో మక్తల్,జిల్లా ఆసుపత్రికి తరలిస్తామని,రోజుకు 20 మంది దాకా రోగులు వస్తారని, అవసరమైన మదులన్ని ఉన్నాయని వైద్యుడు మంత్రికి తెలిపారు.అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. అక్కడే ఉన్న ఓ దివ్యాంగుడు కూడా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. చివరగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి అక్కడ విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్నీ పరిశీలించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని? రోజూ మధ్యాహ్న భోజనం ఇలాగే పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో వంటగదిని నిర్మింప చేసి,గ్యాస్ స్టవ్ ను ప్రొవైడ్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే మీడియాతో మాట్లాడారు. వెనక బడిన ప్రాంతాలను కేంద్రం గుర్తించి వాటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దేశవ్యాప్తంగా 112 జిల్లాలలో 500 బ్లాక్‌ల మండలాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన జిల్లాలలోని గ్రామాల్లో కేంద్ర మంత్రులు పర్యటించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నాయా లేదని పర్యవేక్షిస్తారని తెలిపారు. అభివృద్ధి చెందిన మండలాలకు దీటుగా ఆయా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, ములుగు నారా యణపేట జిల్లాలలో 10 ఆస్పిరేషన్ బ్లాక్ లు ఉన్నాయన్నారు.అంతకంటే ముం దు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా, మండల, గ్రామాల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల .. టోకెన్ సమ్మెను విజయవంతం చేయండి



- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్

నవతెలంగాణ - నారాయణపేట

డిసెంబర్ 27, 28 తేదీలలో రెండురోజులపాటు జరుగు గ్రామ పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను విజయవంతం చేద్దామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట మండల పరిధిలోని చిన్న జట్రం గ్రామం పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి కి గ్రామ పంచాయతీ కార్మికులతొ కలిసి టోకెన్ సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ వీధిలైట్లు వేస్తూ ..మంచినీటి సౌకర్యం అందిస్తూ గ్రామీణ ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్క రించాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని , జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారో బార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె జరుగుతున్నదని తెలిపారు. సమ్మెకు పంచాయతీ కార్యదర్శులు గ్రామ పెద్దలు, గ్రామప్రజలు సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఆనంద్, వెంకటేష్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-అలంపూర్



భారత్ కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని సీపీఐ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అలంపూర్ తాలూకా కార్యదర్శి జీ.పెద్ద బాబు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పెద్దబాబు మాట్లాడుతూ ఈ దేశంలో భూమి ఉన్నంతవరకు పేదల కొరకు ఎర్ర జెండా పోరాటం చేస్తుందని, మహిళల పైన దాడులు, మతాల పేరుతో ఘర్షణలు, మతాన్ని అడం పెట్టుకొని ఓట్ల కొరకు ప్రజలను రెచ్చగొట్టడం జరుగుతుందని విమర్శించారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంజిత్. మద్దిలేటి, నిఖర్, ఖదీర్, నాగన్న, జీవన్, కమల్, శేఖర్, అబ్రహం, గోపాల్, రవి, ఏఐటీయుసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూ ర్ మండల ఉపాధ్యక్షుడు నీల హళ్లి మునెప్ప నూతన గృహ ప్రవేశానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు అడివి ఆంజనేయులు, కార్యదర్శి రాము , నాయకులు ఆంజనేయులు, మల్దకల్ మం డల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్ నాయకులు మల్దకల్, భూపతి, రమేష్, కృష్ణ,దొడ్డన్న, పరశురాముడు, గోపాల్,లక్ష్మన్నబీచుపల్లి,చిన్న రాముడు, నేతన్న తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలి : బీకేఎస్

నవతెలంగాణ - నారాయణపేట



రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించాలని బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా కోరారు. గురువారం బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా ఆధ్వర్యంలో కేంద్ర రక్షణ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకు అందడం లేదని అన్నారు. సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని, డైరీ ఫార్మ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్రిష్ణ - వికారాబాద్ .. రైల్వే లైన్ పనులు చేపట్టండి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం నారాయణపేట జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి జిల్లాను అభివృద్ధి చేయాలని, కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ పనులు వెంటనే చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి, గోపాల్, మహేష్ కుమార్‌లు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు, ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అని, ఇక్కడ వ్యవసాయ రంగానికి సరైన నీటి సౌకర్యాలు లేక, పరిశ్రమలు లేక నిరుద్యోగులకు ఎటువంటి ఉపాధి లేక యువకులు, నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. విద్య , వైద్య రంగాలలో ఇక్కడి ప్రజలకు క్లిష్టమైన ఆరోగ్య సమస్యలు వస్తే హైదరాబాద్ లాంటి పట్టణానికి వెళ్లి వైద్యం తీసుకునే దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరు పేదలైతే డబ్బులు ఖర్చు పెట్టుకోలేక ప్రాణాలు పోగొట్టుకున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జిల్లాలో ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఎటువంటి కళాశాల లేక ఇతర ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు చదువుకోలేక అర్ధాంతరంగా చదువులు ముగించుకొని కార్మికులుగా మారుతున్న పరిస్థితి ఉందని, జిల్లాలో ప్రధాన రహదారి అయిన160 జాతీయ రహదారికి అనుబంధంగా ఉన్న మరికల్ - యాదగిరి వరకు నాలుగు లైన్ల అంతర్రాష్ట్ర రాష్ట్ర రహదారికీ నోచుకోలేదన్నారు. జిల్లాకు ప్రత్యేకమైన రాయితీలు కల్పించి పరిశ్రమలు నెలకొల్పి ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కేంద్ర విద్యాలయాలైన నవోదయ, సైనిక పాఠశాలలు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో పప్పు ధాన్యాలు చిరుధాన్యాల అభివృద్ధికి పరి శ్రమలు, పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడం అవసరమని అన్నారు. జిల్లా కేంద్రం అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు.



రోడ్డు నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ పోలీసులు

నవ తెలంగాణ - నారాయణపేట



వాహనదారులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. గురువారం ట్రాఫిక్ పోలీసులు జిల్లా కేంద్రం లోని సత్యనారాయణ చౌరస్తా, యాద్గిరి ప్రధాన రహ దారిపై ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కావద్దని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని , మద్యం సేవించి వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు రాజు, ఆంజనేయులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు నగదు బహుమతి

- ముగిసిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలు

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని దాసరిపల్లి గ్రామంలో సవరమ్మ అవ్వ నెల పూజ సందర్భంగా నిర్వహించిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీల్లో కర్ణాటక , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 20 జట్లు పాల్గొనగా అందులో మొదటి స్థానం గెలుపొందిన బెంగళూరు టీంకు రూ.40వేలు కేపీ బబుల్ రెడ్డి మొదటి బహుమతి అందజేశారు. రెండవ స్థానంలో గెలుపొందిన మి షన్ ప్రకాశం జిల్లా జట్టుకు బహుమతి దాత రూ. 30వేలు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. మూడో స్థానంలో మూలమల్ల గెలుపొందగా మూడో బహుమతి కింద రూ.20వేలు రాగి మాన్ తిమ్మారెడ్డి అందజేశారు. నాలుగో స్థానంలో పీవీఆర్ జట్టు గెలు పొందగా రూ.15వేలు భీముడు ఉపసర్పంచ్ అందజేశారు. ఐదవ స్థానంలో విజయవాడ గెలుపొందగా రూ. 10వేలు పోలీస్ కృష్ణయ్య అందజేశారు. ఆరవ స్థానంలో మంత్రాలయం టీం గెలు పొందగా రూ. 5వేలు ఇద్దు గోవిందు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సిబ్బంది అవని శ్రీ వీరేష్, జయసింహ, మనోహర్,హనుమంతు, మహేంద్ర, సర్వేశ్, అంజిలి, గ్రామ పెద్దలు పాల్గొని కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

రోడ్లపైనే మురుగు..

- ఇబ్బందుల్లో పాదచారులు, వాహనదారులు
- వ్యాధుల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

నవతెలంగాణ ధరూర్

ప్రభుత్వ నిధులతో ధరూరు మండల కేంద్రంలో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టారు. సీసీ రోడ్ల నిర్మాణంలో ప్రభుత్వ విధి విధానాలు పాటించకుండా విచ్చలవిడిగా నిర్మాణం చేపట్టడంతో ఇండ్ల నుంచి వచ్చే మురుగు నడిరోడ్డుపై పారుతోంది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు దోమలు, ఈగలకు నిలయంగా మారడంతో దోమలు అధికమై పలు రోగాల బారిన పడే పరిస్థితి దాపురించిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం ధరూర్ మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీ తప్పా అన్ని కాలనీలో లక్షల రూపాయల వ్యయంతో సీసీరోడ్ల నిర్మాణం చేప ట్టింది. ఎస్సీ కాలంలో మాత్రం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడం లేదని ఎస్సీ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇంత వివక్షత ఏమిటని ఎస్సీ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ కాలనీ తప్ప అన్ని కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చాలా దారుణంగా ఉంది. ఈ రోడ్డు చూసిన నాణ్యత కనిపించ కపోవడం వాటికి పై అధికారులు బిల్లులు మం జూరు చేయడం ఈ వ్యవ హారం చూస్తుంటే అధి, కారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తోంది. సీసీ రోడ్లకు ఇరువైపుల డ్రైనేజీ కాల్వల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే పారు తోంది. దీంతో వాహనదారులతో పాటు పాద చా రులు తీవ్ర ఇబ్బందులకు గురై పలు ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి నెల కొంది. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై మురుగు నిల్వ ఉండకుండా చూడాలని, రోడ్లకు ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది.



విజయ ఆయిల్ మిల్లులో .. ధాన్యం బస్తాల చోరీ

నవతెలంగాణ - ఇటిక్యాల

విజయ ఆయిల్ మిల్ బీచుపల్లిలో తెలంగాణ ప్రభుత్వం ఈ మిల్లుకు అల్లోట్ చేసిన సీఎంఆర్ ధాన్యం రూ. 1,50,000లు విలువజేసే (40) బ్యాగులు నిల్వ ఉంచారు. వీటిని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి డెలివరీ చేసేవారు. అయితే మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్న డీ. తిరుపతయ్య ఈ నెల 25న తెల్లవారుజామున 04:00 గంటలకు ఫోన్ చేసి గోదాం షేటర్ తెరుచుకొని ఉంది. దాదాపు 300 బ్యాగుల ధాన్యం కనిపించడం లేదని, ఈ ధాన్యాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఫోన్ ద్వారా విజయ ఆయిల్ మిల్లులో సాయి గోపాల ఇండో టెక్ ప్లాంట్ ప్రోప్రేటర్‌గా పనిచేస్తున్న డీ. హరినాథ్‌కు తెలిపారు. దీంతో ప్రొపెరేటర్ అక్కడికి వెళ్లి చూడగా 300 బస్తాలు అపహరించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విజయ ఆయిల్ మిల్లులో సాయి గోపాల ఇండో టెక్ ప్లాంట్ ప్రొపరేటర్ గురువారం పీఎస్ ఫిర్యాదు చేపినట్లు తెలిపారు.

మాజీ ఎంపీ మంద జగన్నాథంను .. పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ - ఇటిక్యాల

అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మంద జగన్నాథంను కాంగ్రెస్ నాయకులు గురువారం పరామర్శించారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి , ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెబోయిన వెంకటేష్ యాదవ్ , అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మనందరెడ్డి, యం .నాగన్న కరడ అంజి, రవి , శివ, పరుశురాంలు ఉన్నారు.

సామివారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో వెలసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్‌ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు గురువారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులను పొందారు. ఆయన వెంట నూర్ పాషా, తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్, బాసు గోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కేద్రం మంత్రి గట్టుకు రాక

నవతెలంగాణ - గట్టు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం మధ్యా హ్నం గట్టుకు వస్తున్నట్లు ఎంపీడీవో చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గట్టు మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఏడేళ్ల చిన్నారి మృతి

నవతెలంగాణ - ధరూర్



దూలం కింద పడి దూలానికి ఉన్న శీల చిన్నారి కంతకు తాకి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ధరూరు మండలం, నాగర్ దొడ్డి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఏడు సంవత్సరాల పాప సోని ఇంటి ముందర మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో బట్టలు ఆరేయడానికి దూలానికి కట్టెకి కట్టిన డ్రిప్ పైపుకీ ఉయ్యాల ఊగుతూ దూలం కింద పడింది. దూలానికి ఉన్న శీల కంత దగ్గర తాకి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరారు.

గ్రంథాలయం భవనంలో.. జీ.పీ సామాగ్రి

- ఇబ్బందుల్లో పాఠకులు, ప్రజలు

నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండలకేంద్రంలోని గ్రంథాలయ భవనంలో కొన్ని రోజుల నుంచి గ్రామపంచాయతీ కి సంబంధించిన బ్లీంగ్ పౌడర్ లిక్విడ్ డబ్బాలు నిల్వ చేయడంతో ఇబ్బందికరంగా మారింది. బ్లీచింగ్ పౌడర్ లిక్విడ్ డబ్బాలను తీసి వేరే ప్రాంతంలో పెట్టుకోవాలని గ్రామపంచాయతీ వారికి తెలిపిన పట్టించుకోవడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు.

